ఆంగ్ల పరీక్షకు 397 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

పదో తరగతి సప్లమెంటరీ ఆంగ్ల పరీక్షకు సంబంధించి సోమవారం జిల్లాలో 549 మంది విద్యార్థుల హాజరవ్వాలి ఉండగా 152 మంది హాజరయ్యారని డిఇఒ ఎం.కమల కుమారి తెలిపారు. జిల్లాలో వీరి కోసం 16 సెంటర్లు ఏర్పాటు చేయగా 152 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 397 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, ఫ్లయింగ్ స్క్వాడ్ 10 పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు చేయగా డిఇఒ 3, పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ ఎం.సురేష్ 3 పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల కేంద్రంలో 51 మందికి కేవలం 9 మంది హాజరుకాగ 42 మంది గైర్హాజరయ్యారని ఎంఇఒ బి.రమణశ్రీ తెలిపారు.

చెత్త నుంచి సంపద ఏదీ..

- నిరుపయోగంగా సంపద కేంద్రాలు
- పల్లెల్లో పారిశుధ్యలోపం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పల్లెల్లో అపారిశుధ్యం తాండవిస్తోంది. దీన్ని నియంత్రించాల్సిన పంచాయతీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే అన్న చందంగా తయారయ్యింది. అపారిశుధ్యాన్ని నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన స్వచ్ఛ భారత్ రిక్షాలు తుక్కుగా తుప్పుగా మిగిలాయి. దీంతో మండలంలోని గ్రామాలలో అపరిశుధ్యం

వాడపల్లిలో స్కూల్ చెంతనే రోడ్డుపైన మురుగునీరు

ఆత్రేయపురం కల్యాణ మండపం వద్ద రోడ్డు చెంతనే చెత్త

ఆత్రేయపురంలో నిరుపయోగంగా తుప్పు పట్టిన రిక్షాలు

తాండవిస్తోంది. పంచాయతీలకు నిధులు లేకపోవడంతో పంచాయతీ సర్పంచులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. భారమంతా పంచాయతీ కార్యదర్శిపై పడుతోంది. కార్యదర్శులు పంచాయతీలకే పరిమితం కావడంతో గ్రామాల్లో పర్యటించకపోవడం సిబ్బంది కొరతతో సాకుతో పారిశుధ్య పనులు చేయడం లేదు. గ్రామాల్లో అపారిశుధ్యం తాండవిస్తోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీలు సైతం పొంగి పొర్లుతున్నాయి. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో రోడ్లపైకి ఎగబాకుతోంది. మండలంలోని17 గ్రామాలకు 82 స్వచ్ఛభారత్ రిక్షాలు ఇచ్చినప్పటికీ గ్రీన్ అంబాసిడర్లను నియమించక పోవడంతో రిక్షాలు తుప్పు పట్టి తుక్కుగా మిగిలాయి. దీంతో మండలంలోని జనాభా ఎక్కువగా ఉన్న గ్రామాలైన ర్యాలి, ఆత్రేయపురంలో అపారిశుధ్యం తాండవిస్తోంది రోడ్డు చెంతన, డ్రైనేజీల్లో చెత్తాచెదారాలను పాడవేయడంతో మురుగనీరు ముందుకు పారక రోడ్లపైకి ఎగబాకుతోంది. ఆ నీటిలోనే ప్రయాణాలు చేయవలసిన పరిస్థితి నెలకొంది.

మండల కేంద్రమైన ఆత్రేయపురం పరిస్థితి అయితే మరింత దారుణంగా తయారయ్యింది. పోస్ట్ ఆఫీస్ వీధిలో డ్రైనేజీ లేకపోవడంతో మురుగునీరు రోడ్డు మీదకు ఎగబాకి అందులోనే ప్రయాణం చేయవలసిన పరిస్థితి నెలకొంది. వాడపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ వెనుక వీధిలో డ్రైనేజీ పొంగి రోడ్డు మీదకి వచ్చింది. దీంతో దుర్వాసన వెదజల్లి దోమలు వృద్ధి చెంది రాత్రి సమయంలో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలుగజేసుకుని పల్లెల్లో తాండవిస్తున్న పారిశుధ్య పనులు చేపట్టాలని పలువురు కోరుకుంటున్నారు.

జనరల్ నాలెడ్జ్‌పై విద్యార్థులకు అవగాహన

ఆత్రేయపురం : ఆత్రేయపురం శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం విద్యార్థులకు జనరల్ నాలెడ్జిపై అవగాహన కల్పించారు. ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పుస్తక పఠనం చేశారు. పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న గ్రాడ్యుయేట్ విద్యార్థి పి.లీలా రమేష్ జనరల్ నాలెడ్జ్‌కు సంబంధించిన అనేక అంశాలను వివరించారు. గ్రంథాలయ అధికారి నీతి కథలను వివరించారు. రేపు గ్రంథాలయంలో ప్రపంచ దేశాలు, రాజధానులు, సముద్రాలు, నదుల గురించి పటాల సాయంతో క్లాసులు జరుగుతాయని గ్రంథాలయ అధికారి టి.నమశివాయ కోరారు.

నిర్వాహకులకు శిక్షణ ఇస్తున్న అధికారులు

మిడ్డే మీల్స్ నిర్వాహకులకు శిక్షణ

ప్రజాశక్తి -మామిడికుదురు

మండలంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సోమవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మామిడికుదురు హైస్కూల్లో వంటల పోటీలు నిర్వహించినట్టు ఎంఇఒ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి టి.తులసి, మిడ్డే మీల్స్ ఎడి ఎన్.సురేశ్, ఎండిఎం సిస్టం అనలసిస్ట్ సౌజన్య, మోనిక హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ లక్ష్మీ నారాయణ, ఎంఇఒ-2 ఎం.వెంకన్నబాబు , హెస్కూల్ హెచ్ఎం ఎంసిహెచ్ నిరంజని, కెఎస్.సత్యవతి పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐ

19 బైకులు స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో సోమవారం రామచంద్రపురం పోలీసులు మండలంలోని నరసాపురపుపేటలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 19 బైకులు స్వాధీనం చేసుకున్నారు. వాటి యజమానులు సరైన పత్రాలు చూపి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా సిఐ. పి.దొరరాజు సూచించారు. అనంతరం గ్రామస్తులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఫలితాలు వెలువడినప్పుడు ఎటువంటి అసాంఘిక సంఘటనలకు పాల్పడరాదని బాణాసంచా ఊరేగింపులు వంటివి నిషేధించినట్టు సిఐ వివరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం ఎస్ఐ సురేష్‌బాబు పాల్గొన్నారు.

కౌంటింగ్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో అప్రమత్తంగా ఉండి పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు ఆదేశించారు. ఓట్లు లెక్కించే సూపర్వైజర్లు, సహాయకులు, నోడల్ అధికారులకు ఓట్ల లెక్కింపు ప్రక్రియపై స్థానిక ఎస్‌కెబిఆర్ కళాశాలలో సోమవారం తొలివిడత అవగాహన, శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వివిధ దశలు, పాటించాల్సిన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొత్తం ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని, సొంత నిర్ణయాలు తీసుకోకూడదని స్పష్టం చేశారు. చిన్న పొరపాటుకు కూడా తావివ్వవద్దని, ప్రతి ఒక్కరూ ఎంతో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన విధులను పూర్తి చేయాలని ఆదేశించారు. కోనసీమ జిల్లా ఎన్నికల శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారి వి.శివ శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియపై అందరూ పూర్తి అవగాహనను స్పష్టతను పెంపొందించుకోవాలన్నారు. జూన్ 4వ తేదీ 7 గంటలకు స్ట్రాంగ్ రూములను పోటీలో ఉన్న అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో ఓపెన్ చేస్తామన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, అందువల్ల సిబ్బంది అంతా ఉదయం ఐదున్నరగంటలకే తమకు కేటాయించిన లెక్కింపు కేంద్రాలకు చేరుకుని ప్రక్రియ నిర్వహణకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. లెక్కింపు కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఒకవైపు ఇవిఎంలలో ఓట్ల లెక్కింపు, మరోవైపు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు సమాంతరంగా జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్లు అధిక సంఖ్యలో పోలైనందున, వాటి లెక్కింపు కోసం రెండు టేబుళ్ళు ఏర్పాటు చేశామని లెక్కింపు పూర్తి కావడానికి ఎక్కువ సమయం పడుతుందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కాట్రేనికోన మండలం చెయ్యేరు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు కోసం అవసరమైన హాళ్ళ సిద్ధం చేశామన్నారు. ప్రతి గదిలో సిసి టివి అమర్చి ఇవిఎంలు తీసుకువచ్చిన దగ్గరనుంచి ఓట్ల లెక్కింపుపూర్తి అయ్యేవరకు వీడియో రికార్డింగ్ కూడా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డును ధరించాలని, అవి లేకపోతే లోపలికి అనుమతించేది లేదని స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,

సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఒ వెంకటేశ్వర్లు

ఓట్ల లెక్కింపు ప్రక్రియలను సమగ్రంగా అవగాహన పెంపొందించారు. కౌంటింగ్ హాల్లో రిటర్నింగ్ అధికారులదే సర్వాధికారమన్నారు. జూన్ 4న జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపడతామని లెక్కింపు సిబ్బంది ఉదయం, 6 గంటలకే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలోని వివిధ చట్టపరమైన అంశాలు, సిబ్బంది విధులు, నియమాలు, నిబంధనలు, కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్‌లు, ఇవిఎం ఓటింగ్ పద్ధతి, టేబుల్ అమరిక చెల్లని ఓట్లు, చెల్లుబాటు అయ్యే ఓట్ల గుర్తింపు, విభజన, ఫలితాల నింపడం, బోర్డుపై ప్రదర్శించడం, అవసరమైన పత్రాలను పూర్తి చేయడం, ఇవిఎంల రీ సీలింగ్, స్ట్రాంగ్ రూమ్‌కు రవాణా అంశాలను వివరించారు ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు చివరి దశని, ఈ ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోకూడదని తొలుత ర్యాండమైజేషన్ ద్వారా అసెంబ్లీ నియోజకవర్గాలను కౌంటింగ్ సిబ్బందికి, రెండో ర్యాండమైజేషన్ ద్వారా టేబుల్స్‌ను కేటాయిస్తారని మాస్టర్ ట్రైనీ సాయిరాం తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం ఓట్ల లెక్కింపు రెండింటిపై పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. అధికారులు ఓట్ల లెక్కింపులో ప్రతీ అంశాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నారని. చిన్న చిన్న అంశాలను సైతం చాలా జాగ్రత్తగా పరిశీలిస్తారన్నారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలవుతుందని. కానీ దీని కోసం ముందు నుంచే కసరత్తు జరుగుతోందన్నారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, మొదట ఉదయం 8 గంటల నుంచి 8.30వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కిస్తారని అప్పటికీ లెక్కింపు కాకపోతే అయ్యేవరకూ లెక్కింపు కొనసాగిస్తారన్నారన్నారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎన్నికల ప్రక్రియలో భాగంగా వచ్చే నెల జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున దీంతో పాటు సెక్షన్ 144 , సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు సోమవారం మండలంలోని గ్రామాలలో పలు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట నియోజకవర్గ నాయకులకు ప్రజలకు ముఖ్యంగా యువతకు ప్రజాతీర్పు ఏ విధంగా ఉన్న దానిని అంగీకరించి సంయమనంతో వ్యవహరించాలని జూన్ 6వ తేదీ కోడ్ ముగిసేవరకు నలుగురికి మించి గుమికూడడం, లేదా సమావేశం, ర్యాలీలు నిర్వహించడం, బాణాసంచా కాల్చడం, డిజెలు పెట్టుకోవడం చేయకూడదన్నారు. ప్రతిపక్ష పార్టీలు నాయకులను కార్యకర్తలను కవ్వించే విధంగాను రెచ్చగొట్టే విధంగాను సోషల్ మీడియా వేదికలపై కాని, సమావేశాల్లో కాని ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని పోస్టులు పెట్టకూడదని హెచ్చరించారు. నాయకులు కేడర్ పట్ల బాధ్యతగా ఉండాలని, కార్యకర్తలు కూడా కుటుంబాన్ని భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకుని సంయమనం పాటించాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో కేసులు ఉన్న ప్రతి ఒక్కరి మీద షీట్స్ కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు.

జీవ వైవిధ్యంతోనే మానవ మనుగడ

ప్రజాశక్తి-ముమ్మిడివరం

భూమిపై ఉన్న సమస్త జీవుల మానవ మనుగడకు జీవ వైవిధ్యం ఎంతో అవసరమని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోలా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య వారోత్సవాల్లో భాగంగా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జనిపెల్ల సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన సమావేశంలో వెంకటేశ్వరరావు మాట్లాడారు. వివిధ జీవ జాతుల మధ్య జన్యుపరమైన వైవిధ్యాలు ఉంటాయని, వాటి మధ్య జీవవైవిధ్యం పరిడమిల్లాలన్నారు. అన్ని జీవులూ బతికితేనే మనమంతా హాయిగా జీవించగలుగుతామన్నారు. జీవ వైవిధ్యానికి పర్యావరణానికి నష్టం కలిగించేది మానవుడేనన్నారు.

సమావేశంలో పాల్గొన్న జెవివి నాయకులు

ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఖాజా మొహిద్దీన్, కెవివి.సత్యనారాయణ రెడ్డి, వీరాస్వామి, బి.రామప్రసాద్, పి.రామకృష్ణారావు, పి.కామేశ్వరి, బి.రామకృష్ణమూర్తి, కె.సత్యనారాయణ, పి.త్రిమూర్తులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలతో రాణిస్తున్న సాయిరామ్

ప్రజాశక్తి -ఐ.పోలవరం

మండలంలోని గుత్తెనదీవిలో 25ఏళ్ల క్రితం స్థాపించిన సాయిరామ్ విద్యానికేతన్ హైస్కూల్ నాణ్యమైన విద్యకు చిరునామాగా మారిందని పాఠశాల కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ మాగాపు సీతారత్నం తెలిపారు. 2005లో 40మంది విద్యార్థులతో అద్దె భవనంలోకి ప్రారంభించిన సాయిరామ్ పాఠశాల నేడు 500 మందికి పైగా విద్యార్థులతో సువిశాలమైన తరగతి గదులు కలిగిన సొంత భవనంలోకి మారేస్థితికి ఎదిగింది. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పటిష్టమైన ప్రణాళికను అనుసరిస్తూ విద్యార్థులను ఇంజనీర్లు, డాక్టర్లు తీర్చిదిద్దుతున్నాట్టు చెప్పారు. పాఠశాలలో చదివిన



విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌గా విదేశాల్లో ఉన్నారని, ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నారని వారు తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్యా బోధన అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలో చదివే విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్యను అందించడం కోసం వరల్డ్ క్లాస్ కరిక్యులం అయిన లీడ్ ప్రోగ్రామ్‌ను సాయిరామ్ విద్యానికేతన్‌లో ఇంప్లిమెంట్ చేస్తున్నామని వివరించారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులకు ఇంగ్లీష్ కమ్యూనికేషన్ బాగా ఇంప్రూవ్ చేయడానికి, మ్యాథ్స్ సైన్స్‌లలో కాన్సెప్ట్‌తో బోధన ఉంటుందని ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో పాఠ్యాంశాలు ఉంటాయని చెప్పారు.

అతి తక్కువ ఫీజులతో ప్రాథమిక స్థాయి నుంచి చిన్నారులకు అన్ని కాంపిటేటివ్ పరీక్షలకు ఉపయోగపడేలా క్వాలిటీ విద్య నందిస్తున్నామని, ప్రతి సంవత్సరం ఒకరు లేక ఇద్దరు పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపిక అవుతుంటారని చెప్పారు. 2024-25 విద్యా సంవత్సరానికి నల్లా వీర సత్యశ్రీ పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికయ్యిందని, 2024లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో 20 మంది విద్యార్థులు హాజరుకాగా 19 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు.

పోలేటి జోషికా 575/600, కలికోటి జయ అజయాని 559/600, కనకాల దీపిక 555/600, కంతేటి జ్యోతి 555/600 మార్కులు సాధించారు. క్లాసికల్ డాన్స్‌లో నాట్యమయూరి అవార్డ్స్ సాధించారు. ఇంటర్నేషనల్ ఆర్ట్ కాంపిటేషన్‌లో 10 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షలకు ఎంపికయ్యారు. విద్యార్థుల్లో జనరల్ నాలెడ్జి స్కిల్స్ ఇంప్రూమెంట్‌లో భాగంగా జికె ఫౌండేషన్ హైదరాబాద్ వారు నిర్వహించిన ఆన్‌లైన్ జనరల్ నాలెడ్జి టాలెంట్ టెస్ట్‌లో 8 మంది జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారు. స్టేట్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. 2024-చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారు.

ఢిల్లీలోని భారతీయ గోవిజ్ఞాన పరీక్ష సమితి నిర్వహించిన గోవిజ్ఞాన టాలెంట్ టెస్ట్‌లో ఆరుగురు విద్యార్థులు స్టేట్ లెవెల్ ఫైనల్ టెస్ట్‌కు ఎంపికయ్యారు.

కరస్పాండెంటు శ్రీనివాసరావు

ప్రిన్సిపల మాగాపు సీతారత్నం

క్లాసికల్ డాన్స్ చేస్తున్న విద్యార్థులు

పాఠశాలలో కంప్యూటర్ నేర్చుకుంటున్న విద్యార్థులు

పోలేటి జోషిక

కలికోటి అజయాని

కనకాల దీపిక

కంతేటి జ్యోతి

కార్టూ'నిజం'



వైద్య శిబిరంలో వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

లయన్స్ క్లబ్ సాయంతో వైద్య శిబిరం

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం గోడిలంక గ్రామం బైర్రాజు ఫౌండేషన్ ప్రాంగణంలో ఎడాప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ సహాయంతో కిమ్స్ హాస్పటల్ పర్యవేక్షణలో సోమవారం హైపర్ టెన్షన్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ క్యాంపులో ఇసిజి, ఆర్‌బిఎస్, బిపి, కళ్ల పరీక్షలు, సుగర్ సంబంధించిన టెస్టులు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ రుద్రరాజు లక్ష్మీపతి రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా శేట్ అనిల్ కుమార్, నడింపల్లి వెంకటరామ రాజు, జంపన సుమన్ వర్మ, జివిఎస్.మల్లిబాబు, చిక్కాల సతీష్, పి.వెంకటరమణ, గుమ్మళ్ల అచ్యుతరామయ్య, గంటి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

త్యాగశీలి మాత రమాబాయి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

త్యాగశీలి మాత రమాబాయ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి కాశి వెంకట రమణ పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పోలమ్మ చెరువు బుద్ధ పార్కు అవరణలో బుద్ధిస్ట్ సొసైటీఆఫ్ ఇండియా మండల శాఖ అధ్యక్షుడు కాశి సింహాద్రివర్య ఆధ్వర్యాన సోమవారం డా.అంబేద్కర్ సతీమణి రమాబాయ్ 89వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విచ్చేసిన బిఎస్ఐ జిల్లా కార్యదర్శి వెంకట రమణ తొలుత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, ఆయన సతీమణి రమాబాయ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాత రమాబాయ్ అంబేద్కర్ భార్యగా, గృహిణిగా, నలుగురు బిడ్డల తల్లిగా ఆమె కుటుంబ జీవనాన్ని గడిపిన విధానమే నేడు నిమ్న కులాలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలకు ప్రతీక అన్నారు. మాత రమాబాయ్ కడుపున పుట్టిన ఒక్కొక్క బిడ్డ అనారోగ్యం పాలై మరణిస్తుంటే, కడుపు కోతను దిగ మింగికుని ప్రపంచానికి మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విదేశీ విద్య ఆగిపోకూడదనే ధృడ సంకల్పంతో ఒకపూట తిండి మానివేసి, పిడకలు చేసిన డబ్బు విదేశాల్లో అంబేద్కర్‌కు పంపి చదువులు పూర్తి అయ్యే విధంగా ఆమె చేసిన త్యాగ ఫలితమే నేడు కోట్లాది మంది అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ శరత్ మట్టా వెంకట రమణ కెవివి సత్యనారాయణ(కవి), డప్పు మూర్తి, చికురుమిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యాన వడ్డి నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పిఎస్ఎన్.మూర్తి పాల్గొన్నారు.

అంబేద్కర్, రమాబాయికి నివాళులర్పిస్తున్న సభ్యులు

సానుకూల ఆలోచనలతోనే విజయం

ప్రజాశక్తి -మామిడికుదురు

విద్యార్థి దశ నుంచే సానుకూల ఆలోచనలతో ముందడుగులు వేస్తే భవిష్యత్తులో విజయాలు సాధ్యమవుతాయని సిఐ డి.ప్రశాంత్ కుమార్ అన్నారు. ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల్లో శాంతి భద్రత విధులు నిర్వహించిన దీప్తి డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థుల అభినందన సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ డి.వి.వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ.. మన ప్రవర్తనే మనకి జయాపజయాలని పరిచయం చేస్తుందన్నారు. అందుకే విద్యార్థులంతా సమాజంలో ఉత్తమ ప్రవర్తనతో మెలగాలని సూచించారు. పరీక్షల్లో బాగా రాణించాలంటే తీసుకోవాల్సిన మానసిక జాగ్రత్తలు, ఆహార పదార్థాల నిర్వహణ తదితర అంశాలను వివరించారు. ఎన్నికల విధుల్లో తమ పోలీసులతో పాటుగా పోలింగ్ బూత్‌ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించిన వారి సేవలను కొనియాడారు. తర్వాత 71 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు గౌరవ పారితోషికం, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం సిఐకు కళాశాల యాజమాన్యం గౌరవ సన్మానం చేసింది. ఈ కార్యక్రమంలో నగరం ఎస్ఐ పివిఎస్.సురేష్, పి.అరుణ్ కుమార్, సహాయ ప్రిన్సిపల్ మోకా రంగారావు, ఎన్ఎస్ఎస్. కోఆర్డినేటర్లు వాసంశెట్టి నాగరాజు, పొన్నమండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందిస్తున్న సిఐ డి.ప్రశాంత్‌కుమార్

నేరాలు ఘోరాలు

సారా బట్టీలపై దాడులు

ప్రజాశక్తి -దేవరపల్లి, గోకవరం

జిల్లాలో దేవరపల్లి, గోకవరం ప్రాంతాల్లో సెబ్ ఆధ్వర్యంలో సారాబట్టీలపై దాడులు నిర్వహించారు. గోపాలపురం మండలం బుచ్చియపాలెం గ్రామంలో 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. దేవరపల్లికి చెందిన 8 మంది పాత ముద్దాయిలను బైండోవర్ చేశామని సిఐ కెవి.స్వామి తెలిపారు ఈ దాడుల్లో ఎస్ఐ పి.సుధీర్, సిబ్బంది పాల్గొన్నారు. గోకవరం మండలం గంగంపాలెంలో పోలీసులకు అందిన సమాచారం మేరకు సారాబట్టీలపై దాడి చేసి వేయి లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం, చేసి 100 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని, ఒక వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

సిసి టీవీలో రికార్డ్ అయిన షాపులో దొంగతనం

అపోలో ఫార్మసీలో చోరీ

ప్రజాశక్తి -సామర్లకోట

పట్టణంలోని మెహర్ కాంప్లెక్స్ సెంటర్లో ఉన్న అపోలో ఫార్మాసి మందుల షాపులో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. సోమవారం ఉదయం 6 గంటలకు షాపు తెరిచేందుకు వెళ్లిన సిబ్బంది సెట్టర్ తాళాలు బద్ధలుకొట్టి ఉండటంతో ఆవాక్కయ్యారు. దీంతో అపోలో స్థానిక బ్రాంచ్ ఇన్‌ఛార్జ్ జహవూర్ వల్లీ షాప్ వద్దకు చేరుకుని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి 11.30 గంటలకు షాపు కట్టి ఇంటికి వెళ్లినట్టు చెప్పారు. ఉదయం వచ్చి చూసేసరికి తాళాలు పగులగొట్టి ఉన్నట్టు చెప్పారు. అయితే శని, ఆదివారాలు బ్యాంకులకు సెలవు కావడంతో సోమవారం బ్యాంకులో జమచేసే ఉద్దేశ్యంతో మందులు అమ్మగా వచ్చిన నగదు రూ. 83,500లను షాపు లోనే ఉంచినట్టు తెలిపారు. ఆ నగదును దొంగలు అపహరించారని చెప్పారు. ఇలా ఉండగా షాపులో ఉన్న సిసి టివి పుట్టేజీలు పరిశీలించగా అర్ధరాత్రి 12.45 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు టోపీలు, ముఖాలకు మాస్కులు ధరించి దొంగతనానికి పాల్పడుతున్నట్టు కనిపించడంతో వాటిని పోలీసులకు అందజేశారు. ఈ చోరీపై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గోదావరిలో గల్లంతైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం నీలపల్లి వంతెన కింద నీలపల్లి గ్రామానికి చెందిన గుత్తుల సతీష్ (30) గోదావరిలో గల్లంతై మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం నుంచి కనిపించడం లేదని వెతకగా సోమవారం ఉదయం గోదావరిలో తేలుతూ కనిపించాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మద్యం మత్తులో గోదావరిలోకి దిగగా మునిగిపోయి చనిపోయి ఉంటాడని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పాదయాత్రగా వెడుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తలు

సామర్లకోట నుంచి గౌరీపట్నం వైసిపి పాదయాత్ర

ప్రజాశక్తి - సామర్లకోట

వైసిపి గెలుపు కోసం పట్టణానికి చెందిన పలువురు నాయకులు, కౌన్సిలర్లు సోమవారం సామర్లకోట నుంచి గౌరీపట్నంకు పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు లింగం శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రెండోసారి సిఎం కావాలని, పెద్దాపురం నియోజక వర్గంలో ఎంఎల్ఎగా దవులూరి దొరబాబు, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్ విజయం సాధించాలని మేరీ మాత ఆశీస్సులు కోరుతూ ఈ పాదయాత్రను చేపట్టినట్లు తెలిపారు. 4, 13 వార్డు కౌన్సిలర్లు పిట్టా సత్యనారాయణ, నేతల హరిబాబు, 1వ వార్డు నాయకులు రెడ్డి వాసు, నీలం నాగేంద్ర ఆధ్వర్యంలో మొత్తం 10 మంది పాదయాత్రను చేపట్టారు.

నగదు పంపిణీపై అభ్యర్థుల ఆరా

- పంపకం సరిగ్గా జరగలేదనే అనుమానాలు
- ఫలితాల అనంతరం చర్యలు ?

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఓట్ల కొనుగోలుకు నియోజకవర్గాల వారీ కేటాయించిన డబ్బు ఎంతమేరకు ఓటర్లకు చేరింది అనే దానిపై అభ్యర్థులు ఆరా తీస్తున్నట్టు సమాచారం. నేతలు ఎంత నొక్కేశారు? అనే అంశంపై ఓ స్పష్టత రావటంతో ఫలితాల అనంతరం చర్యలు తప్పవనే సంకేతాలు విన్పిస్తున్నాయి. ఈ విషయమై వైసిపి, టిడిపి అగ్రనేతలు సైతం దృష్టి సారించారనే వార్తలు వినిపిస్తున్నాయి. పోలింగ్‌కు ముందు రెండు పార్టీల తరపున పోటీల్లో ఉన్న అభ్యర్థులు వారు నియమించుకున్న సొంత మనుషుల ద్వారా డబ్బు పంపిణీ చేశారు. అయినప్పటికీ సమస్య ఎదురైన నియోజకవర్గాల వారు స్థానిక నేతలకు అవసరమైన ప్రాధాన్యం ఇచ్చారు. కొన్నిచోట్ల పూర్తిగా స్థానిక నేతలకే అప్పగించారు. అయితే ఈ విషయంపై అధిష్టానం పలు అనుమానాలతో ప్రత్యేక పరిశీలన చేపట్టినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో కిందిస్థాయిలో మండల, గ్రామనేతల వైఖరిపై చర్చ మొదలైంది. తాము పంపిన డబ్బులు ఎంతమేరకు ఓటర్లకు చేరాయి. ఎంత మేరకు దారి మళ్లాయి అనే విషయంపై అభ్యర్థులు నిశితమైన పరిశీలన చేపట్టారని సమాచారం. ప్రతి నియోజక వర్గంలో సుమారు రూ.50 కోట్లు పంపిణీ జరిగినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి ఎన్నికల్లో ఆయా నియోజకవర్గాలకు డబ్బులు కేటాయించే విషయమై ప్రధాన పార్టీల అధిష్టానం జాగ్రత్తలు తీసుకున్నాయి. రంగంలో ఉన్న అభ్యర్థులు కూడా అదేస్థాయిలో పనిచేశారు. అయినప్పటికీ అనేకచోట్ల ఓటర్లకు మొత్తం డబ్బులు అందలేదన్న ప్రచారం పార్టీ పెద్దలను ఆందోళనకు గురి చేసింది. కొందరు పంచకుండా మధ్యలోనే నొక్కేశారన్న ఆరోపణలు ఉన్నాయి. రెండు పార్టీల్లో ఈ సమస్య ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఓటుకు నిర్దేశించిన రేటు అమలు చేశారా, అవసరమైన సంఖ్యలో ఓటర్లకు డబ్బులు అందించారా లేదా అన్న విషయం జరిగిన ఈ సర్వేపై పార్టీ పెద్దలు దృష్టి సారించడం విశేషం. రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం రూరల్, గోపాలపురం నియోజకవర్గాల్లో ఆశించిన మేరకు డబ్బులు పంపిణీ జరగలేదనే అనుమానంతో వైసిపి అధిష్టానం పరిశీలన చేపట్టినట్లు తెలిసింది. ప్రతి నియోజకవర్గంలో ఓటుకు రూ.2వేల ప్రకారం పంపిణీ చేయాలని అధినేతల ఆదేశాలు ఉన్నట్టు తెలిసింది. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో తొలుత రూ.2,500 చొప్పున పంపణీ చేసి మరుసటి రోజున రూ.1,500 ప్రకారం వైసిపి అభ్యర్థులు పంపిణీ చేసినట్టు వార్తలు వచ్చాయి. నిడదవోలు, అనపర్తి నియోజక వర్గాలలోనూ ఇదే దుస్థితి నెలకొంది. రాజమహేంద్రవరం రూరల్‌లో కేవలం రూ.1000 మాత్రమే పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారని కొంత మంది ఓటర్లే రోడ్డుపైకి వచ్చిన విషయం విదితమే. జనసేన కార్యకర్తలకు సైతం పంపిణీ చేసినట్లు వైసిపి నేతలే చెబుతున్నారు. అయితే కొవ్వూరు, గోపాలపురంలో అన్ని ప్రాంతాల్లో సమానంగా డబ్బులు అందించడంలో వెనుకడుగు వేసినట్లు అభ్యర్థులే ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. టిడిపి ఓటుకు రూ.1,500 ఇచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో పంపిణీ చేశారన్న అభిప్రాయం ఆ పార్టీలో కొరవడింది. రాజమహేంద్రవరంలో నేతల మధ్య అనైక్యత ఈ పంపిణీలో తేటతెల్లమైంది. గోపాలపురం, కొవ్వూరులలోనూ ఇదే పరిస్థితి. దీంతో సానుభూతి పరులు సైతం అసమ్మతి రాగం వినిపించారు. ఈ కారణంగానే రాజమహేంద్రవరంలో పోలింగ్ శాతం తగ్గినట్టు తెలుస్తోంది. రాజమహేంద్రవరం రూరల్‌లో టిడిపి ఓటుకు రూ.1,000 ప్రకారం పంచినప్పటికీ మొత్తం ఓటర్లకు డబ్బులు చేరలేదనే అనుమానం ఉంది. మొత్తంగా డబ్బు స్వాహాపర్వం జిల్లాలో అలజడి రేపుతోంది. వైసిపి ముందుగా అభ్యర్థులకు నిర్దేశించిన టార్గెట్ ప్రకారం డబ్బును డిపాజిట్ చేయించుకుని అనంతరం ఆ మొత్తంతోపాటు పార్టీపరంగా ఇవ్వాల్సినంత ఇచ్చి పోలింగ్‌కు మూడ్రోజుల ముందుగానే పంపిణీ ప్రారంభించిందని వార్తలు పోటెత్తాయి. టిడిపి కూడా తామేమి తీసికట్టు కాదన్నట్లుగా నియోజకవర్గాల వారీగా అందించింది. అయితే కూటమిలో భాగస్వామ్యమైన జనసేనకు మాత్రం రిక్తహస్తం చూపించింది. దీంతో జిల్లాలోని ఇద్దరు జనసేన అభ్యర్థులకు టిడిపి నుంచి ఎటువంటి ఆర్థిక సహకారం లభించకపోవటంతో ఆస్తులను ఫణంగా పెట్టి ఎట్టకేలకు డబ్బు పంపిణీ చేశారు. ఏదిఏమైనా ఫలితాల అనంతరం పార్టీ పెద్దల నుంచి చర్యలు తప్పవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఇసుక ర్యాంపుల పరిశీలన

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని గోవలంక, పిల్లంక ఇసుక ర్యాంపులను జిల్లా మైనింగ్ అధికారి నరసింహారెడ్డి, భూగర్భ జలాల శాఖ డిడి రాధాకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి సౌజన్య పరిశీలించారు. ఇటీవల పిళ్ళంక, గోవలంక ఇసుక ర్యాంపులను అధికారులు ధ్వంసం చేసినప్పటికీ, మరల రాంపులను ఏర్పాటు చేశారని ఫిర్యాదు రావడంతోకలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం వాటిని పరిశీలించారు. కొబ్బరి ఎగుమతుల కోసం రైతులు ర్యాంపులను ఏర్పాటు చేశారని అధికారులు తెలిపినప్పటికీ, రాంపులను తొలగించాలని, ఇసుక ర్యాంపుల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా మైనింగ్ అధికారి నరసింహారెడ్డి స్థానిక రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రతీవారం ఇసుక ర్యాంపులను తనిఖీ చేస్తామని అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట ప్రశాంతి, సెబ్ డిఎస్పి ఎఎస్.దొర, ఆర్ఐ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన సాగులో మెలకువలతో అధికాదాయం

ప్రజాశక్తి - ఆలమూరు

రైతులు ఉద్యానవన పంటల సాగులో మెలుకువలు పాటిస్తూ అధిక దిగుబడులతో మెరుగైన ఆదాయాన్ని పొందవచ్చునని వెంకట రామన్నగూడెం యూనివర్సిటీ హార్టికల్చరల్ సైంటిస్ట్ ఎన్‌బివి.చలపతిరావు, అంబాజీపేట హార్టికల్చరల్ సైంటిస్ట్ గోవర్ధనరావు, నియోజకవర్గ ఉద్యానవన అధికారి కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో ద్యానవన శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం వారు రైతు సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా వెంకటరామన్నగూడెం డాక్టర్ వైఎస్ఆర్ఉద్యానవన విశ్వవిద్యాలయానికి చెందిన 17 మంది విద్యార్థులు చెముడులంక, బడుగువానిలంక పరిధిలో ఉద్యానవన పంటలపై నాలుగు నెలలుగా చేసిన ప్రయోగాలను విశదపరిచారు. ఇందులో భాగంగా విద్యార్థులు తేనె పట్టుల పెంపకం ద్వారా అధికాదాయం, పశువుల సంతతిలో ఆవుల పెంచడం ద్వారా జీవామతం వంటి ఎరువు తయారు చేసి, చేలలో వేయడం ద్వారా అధిక దిగుబడులు, ప్రతి రైతు తన పొలంలో భూసార పరీక్షలు తప్పకుండా చేయించు కోవాలని, నీటి యాజమాన్య పద్ధతులలో బిందు సేద్యం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చునని, ఎరువుల వాడకం, కలుపు మొక్కల నివారణ తదితర అంశాలపై విద్యార్థులు వివరించారు. పూల తోటల పెంపకంలో ఎండిన పువ్వులు వాటి ఉపయోగం, సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ ఫోటోల తయారీ వంటి వాటిపై నాటిక రూపంలో విద్యార్థులు ప్రదర్శన, వారు వచ్చిన దగ్గరనుంచి ఇప్పటివరకు రైతులతో గడిపిన ప్రతి అంశాన్ని వీడియో షూట్ చేస్తూ షార్ట్ ఫిలిం ప్రదర్శన రైతులను ఆకర్షించింది. అనంతరం వారు తయారు చేసిన ఉద్యానవన పంటలపై వివిధ సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన ప్రాజెక్టులను వ్యక్తిగతంగా ప్రతి విద్యార్థి లాభసాటి పద్ధతులను రైతులకు వివరించారు. దీనిపై రైతులు మాట్లాడుతూ విద్యార్థుల్లో కృషి పట్టుదల కారణంగానే ఇంతటి ఘనత వారు సాధించగలిగారని, ఇదంతా వారి కృషికి ఫలితమని అభినందించారు. అనంతరం రైతుల అనుమానాలను నివత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి యు.రేణుక, వైసిపి నేతలు దూలం సత్తిబాబు, అడబాల వీర్రాజు, దొండపాటి శ్రీను, బుడ్డిగ వీర వెంకట్రావు, విహెచ్ఎలు వెంకటలక్ష్మి, లావణ్య పాల్గొన్నారు.

నల్లచెరువును పరిశీలించిన ఆర్ఎఒ

యానాం : వాతావరణంలోని మార్పుల వల్ల ప్రజలకు మంచినీటిని అందించే స్థానిక నల్ల చెరువులో చేపలు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం ఆర్ఎఒ మునిస్వామి చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఫోన్ చేసి చేపలు చనిపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని అధికారులకు సూచించారు. ప్రజలెవ్వరు ఆందోళన చెందవద్దన్నారు.

కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

యానాం : జూన్ 4న పుదుచ్చేరి పార్లమెంట్ స్థానానికి ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి సోమవారం శిక్షణ ఇచ్చారు. స్థానిక ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయం సమీపంలో ఉన్న కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ ఆఫీసర్ మునిస్వామి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఎఇ రాజశేఖర్‌కు ఘన నివాళి

సామర్లకోట : మున్సిపాలిటీలో ఎఇగా పని చేస్తూ మృతి చెందిన ఎం.రాజశేఖర్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక స్టేషన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, మున్సిపల్ సిబ్బంది రాజశేఖర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రింగ్ సెంటర్ వద్ద ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో పేదలకు పులిహార, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, రాజశేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్లయ్ ఓవర్ పనులు వేగవంతం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - ఆలమూరు

సుదీర్ఘ కాలంగా వెనుకబడిన ఫ్లయ్‌ఓవర్ పనులు ఎట్టకేలకు వేగవంతమయ్యాయి. 216-ఎ జాతీయ రహదారిపై మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద దాదాపు ఏడాదిన్నర క్రితం ఫ్లయ్ ఓవర్ పనులు మొదలు పెట్టిరు. ఈ పనులు నత్త నడకన సాగుతున్నాయి. ఏకకాలంలో రాజమహేంద్రవరం రూరల్ మోరంపూడి సెంటర్ వద్ద, జొన్నాడ సెంటర్ వద్ద ఫ్లయ్ ఓవర్ పనులకు కేంద్రమంత్రి నితిన్ గట్కరీ శంకుస్థాపన చేసిన విషయం విదితమే. ఇందులో మోరంపూడి ఫ్లయ్‌ఓవర్ నిర్మాణ పనులు శరవేగంగా చేస్తూ మరో రెండు నెలల్లో ప్రారంభించడానికి సిద్ధం చేస్తున్నారు. జొన్నాడలో మాత్రం పిల్లర్ల దశకే పరిమితమైంది. దీనిపై 'నత్తనడకన ఫ్లైఓవర్ నిర్మాణం' శీర్షికన ఈ నెల 18న ప్రజాశక్తిలో కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించారు. జొన్నాడ సెంటర్లో సుమారు 14 నెలలుగా ప్రధాన రహదారిని నిలుపుదల చేసి, నామమాత్రపు సర్వీస్ రోడ్లు వేసి ఫ్లయ్‌ఓవర్ పనులు సాగదీస్తున్నారు. దీంతో ప్రయాణికులు, వాహన చోదకులు పలువురు ప్రమాదాల బారిన పడి నానా అవస్థలూ పడుతున్నారు. ఎట్టకేలకు జిల్లాస్థాయి ఉన్నత అధికారులు స్పందించి జాతీయ రహదారి అధికారులకు ఆదేశాల మేరకు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తీసుకుని రాగా ఫ్లయ్‌ఓవర్ పనులను వేగవంతం చేశారు. ఈ ఫ్లయ్ ఓవర్ నిర్మాణంపై జాతీయ రహదారుల అధికారులు పర్యవేక్షణ లోపం ఉందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను స్థానికులు కోరుతున్నారు.

జొన్నాడలో ఫ్లయ్ ఓవర్ నిర్మాణ పనులు

ఫ్లయ్ ఓవర్ పనులు వేగవంతమయ్యాయి.

జొన్నాడ ఫ్లయ్ ఓవర్ పనులు ఆలస్యమైన మాట వాస్తవమే. అయితే మా పరిధిలో రూ.120 కోట్లతో ఐదు ఫ్లయ్ ఓవర్లు నిర్మాణం జరగాల్సి ఉంది. వాటిని రెండు ఫేజ్‌లుగా విడదీశారు. మొదటి ఫేజ్‌లో రాజమహేంద్రవరం రూరల్ మోరంపూడి, ఆలమూరు మండలంలోని జొన్నాడ ఫ్లయ్ ఓవర్లు ఉన్నాయి. రెండో ఫేజ్‌లో తణుకు, తేతలి, కైకరం ఫ్లయ్ ఓవర్లు ఉన్నాయి. వీటిలో ముందుగా మోరంపూడి ఫ్లయ్ ఓవర్, తణుకు ఫ్లయ్ ఓవర్లు పూర్తికావచ్చాయి. తరువాత జొన్నాడ, తేతలి పనులు వేగవంతం చేస్తున్నాము. ఇంతలో ప్రజాశక్తిలో వచ్చిన వార్త మా దృష్టికి వచ్చింది. స్థానిక ఎస్క్మి ఈ విషయాన్ని వివరించారు. వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామని ఎస్ఐ శ్రీను నాయక్‌కు తెలిపారు. తొలుత జొన్నాడ ఫ్లైఓవర్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం. వాతావరణం అనుకూలిస్తే పనుల్లో జాప్యం లేకుండా మరింత వేగంగా పూర్తి చేస్తాం.

- నరేంద్ర, ఇంజనీర్, శతి కాంటెక్

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. 387/2023 in O.S. 500/2023
Between :
వెంపటి నాగేశ్వరరావు ...వాది / పిటీషనర్
మరియు
1) మల్లాడి శివ శంకర్ & 3 అదర్స్
2) కట్టా లక్ష్మి, W/o. (లేటు) ఏడుకొండలు, డో.నెం. 70-5-47, సాయిబాబా గుడి ఎదురుగా, కొత్తూరు రోడ్డు, రమణయ్యపేట, కాకినాడ.
3) కట్టా వెంకట సతీష్, S/o. (లేటు) ఏడుకొండలు, డో.నెం. 70-5-47, సాయిబాబా గుడి ఎదురుగా, కొత్తూరు రోడ్డు, రమణయ్యపేట, కాకినాడ.
...2 & 3 ప్రతివాదులు / రెస్పాండెంట్లు
పై నెంబరు ప్రాంశరీ నోటు బాకీ వసూలు దావాలో (లేటు) ఏడుకొండలు గారి వారసులు అయిన మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసియున్నప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 18-07-2024వ** తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల దావా, పిటీషన్లు మీ పరోక్షమున తీర్మానించెదరు.
అద్దేపల్లి మురళీధర్
వాది తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.27-05-2024 సెల్: 98491 70270

మహారాజశ్రీ కాకినాడ 3వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
O.S. No. 500/2023
Between :
వెంపటి నాగేశ్వరరావు ...వాది
మరియు
1) మల్లాడి శివ శంకర్ & 3 అదర్స్
2) కట్టా లక్ష్మి, W/o. (లేటు) ఏడుకొండలు, డో.నెం. 70-5-47, సాయిబాబా గుడి ఎదురుగా, కొత్తూరు రోడ్డు, రమణయ్యపేట, కాకినాడ.
3) కట్టా వెంకట సతీష్, S/o. (లేటు) ఏడుకొండలు, డో.నెం. 70-5-47, సాయిబాబా గుడి ఎదురుగా, కొత్తూరు రోడ్డు, రమణయ్యపేట, కాకినాడ.
...2 & 3 ప్రతివాదులు
పై నెంబరు ప్రాంశరీ నోటు బాకీ వసూలు దావాలో (లేటు) ఏడుకొండలు గారి వారసులు అయిన మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు జారీ చేసియున్నప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 18-07-2024వ** తేదీ నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజున **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించెదరు.
అద్దేపల్లి మురళీధర్
వాది తరపు అడ్వకేట్
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.27-05-2024 సెల్: 98491 70270

NAME CHANGE
I, **SHAIK MAHABOOB ALI JEELANI BASHA,** (Old Name), S/o.Shaik Yasin Basha, D.No. 7-16-35/A, Sathireddy Peta, Peddapuram, Peddapuram Mandal, Kakinada Dist., A.P. State have changing my name from **SHAIK MAHABOOB ALI JEELANI BASHA,** (Old Name) to **SHAIK SURAJ** (New Name). Henceforth I am being called as **SHAIK SURAJ** for all purpose.

దస్తావేజు పడిపోయినది
చింతపల్లి లక్ష్మారెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి అను నేను మలిపెద్ది నాగరాజు గారి వద్ద కొన్న స్థలము యొక్క పార్టిషన్ లింకు దస్తావేజు నెం. 1530/2013, ది. 28-03-2013న పిఠాపురం సబ్‌రిజిస్ట్రర్ ఆఫీసులో రిజిష్టీ కాబడిన దస్తావేజును ది. 15-05-2024న జిరాక్స్ నిమిత్తం చర్చి సెంటర్‌లోని జిరాక్స్ షాపు వద్దకు తీసుకు వెళ్ళుచుండగా సదరు దస్తావేజు మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. దొరికినవారు ఈక్రింది చిరునామాలో అందజేయగలరు.
చింతపల్లి లక్ష్మారెడ్డి
తండ్రి: వెంకటరెడ్డి, డోర్ నెం. 5-2-8B/1, విద్యుత్ నగర్, పిఠాపురం
కాకినాడ జిల్లా, సెల్: 9640114201

దస్తావేజు పోయినది
కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, అశోక్ నగర్, బ్యాంకు ఆఫీసర్స్ కాలనీ, బ్లాక్ నెం.28, డోర్ నెం. 68-9-28రు కాపురస్తులు సింగం జలకృష్ణ మధుసూదనరావు గారి భార్య సింగం (అమలదాసు) రాజరాజేశ్వరి గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,
నా యొక్క ఆస్తికి సంబంధించిన అనగా ది. 01-2-2021 సం॥ తేదీన అమలదాసు చక్రరావు గారి భార్య అమలదాసు వెంకట మహాలక్ష్మి వగైరాల ద్వారా వ్రాయించుకొనిన జనరల్ పవర్ ఆఫ్ అటార్ని గల దస్తావేజు నెం. 1012/2021 (SRO, కాకినాడ) ను తీసుకొని ది. 19-5-2024వ తేదీన మా ఇంటి నుండి తిమ్మాపురంలో గల బంధువులు ఇంటికి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.
సింగం రాజరాజేశ్వరి
W/o. జలకృష్ణ మధుసూదనరావు
డోర్ నెం. 68-9-28, బ్లాక్ నెం.28,
బ్యాంకు ఆఫీసర్స్ కాలనీ, అశోక్ నగర్
కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9912950469

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT JUDGE) AT KOHAGUDEM
MATOP No. 120 OF 2023
BETWEEN:
Chevula Narasimha Rao ... Claim Petitioner
AND
Adapa Sai Kumar and another .... Respondents
NOTICE
To
Adapa Sai kumar, S/o. Venkateswar Rao, age 30 years, Occ: Driver-cum- owner of the Eicher Van No.AP-02/TB-0665, R/o Singarai Colony, Anaparthi Town and mandal, East Godavari District, A.P. Pin Code: 533 342, is the respondent No.1.
Please take the notice that the above case is posted for your appearance on 14-06-2024 at about 10.30 AM. As such, you should appear in person or through an advocate, if fails is appear before the Hon'ble Court the matter will be decided ex-parte.
By order of the court.
Date:27-05-2024
Kothagudem
IMMADI RAVI
Advocate for Petitioner, Kothagudem

మస్టర్లలో అలసత్వం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న పనుల్లో వేతనదారులకు మస్తర్లు వేసేటప్పుడు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఒ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై క్షేత్ర సహాయకులు, టెక్నికల్ అసిస్టెంట్లతో ఆయన ఉపాధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పనులు చేసే సమయంలో వేతనదారులకు సౌకర్యాలు కల్పించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామాల వారీగా జరుగుతున్న పనులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ భారతి, క్షేత్ర సహాయకులు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల రోజున పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించిన ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు పోలీసు అధికారులు సోమవారం పలుచోట్ల పారితోషికం, ప్రశంసాపత్రాలు అందించారు. మామిడికుదురులో దీప్తి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులకు సిఐ డి.ప్రశాంత్, నగరం ఎస్ఐ సురేష్ అందజేశారు. అయినవిల్లి మండలం ఎస్ఎన్‌విఆర్ డిగ్రీ కాలేజీ విద్యార్థులకు సిఐ ప్రశాంత్ కుమార్, అయినవిల్లి ఎస్ఐ రాజేష్, అంబాజీపేటలో ఎస్ఐ చిరంజీవి, రామచంద్రాపురంలో సిఐ పి.దొరరాజు, ఎస్ఐ సురేష్ బాబు సర్టిఫికెట్టు అందించారు.

చిత్రలేఖనంలో శిక్షణ ఇస్తున్న వెంకటరమణ

నీతి పద్యాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో సోమవారం తెలుగు ఉపాధ్యాయుడు తాటిగడప సుబ్బారావు నీతి పద్యాలు పాడటంలోనూ, కథలు చదవడం, చదివిన కథలను చెప్పడంలోనూ శిక్షణ ఇచ్చారు. చిత్రలేఖనంపై ఆర్టిస్ట్ వెంకటరమణ అవగాహన కల్పించారు. కరాటే, కర్ర సాముల్లో దుంగల పూజితా సూర్యశ్రీ, నీలపాల కృష్ణ శిక్షణ ఇచ్చారు.

IN THE COURT OF THE HONBLE SENIOR CIVIL JUDGE, PITHAPURAM
I.P.NO. 5 OF 2024
Between:
Nagumalla Srinu ***...Petitioner***
AND
Togara Gollabbai and 72 others ***...Respondents***
PETITIONER:
Sri Balaji Traders & Canvas Agents Represented by Nagumalla Srinu S/o Thrimurthulu Hindu, Aged about 38 years, Business, 3-2-35, Rangappa cheruvu veedhi, main road Gollaprolu village and Mandal, Kakinada District.
RESPONDENTS:
1. Togara Gollabbai Gollaprolu Vllage
2. Thota Tataji, Bhogapuram Village.
3. Kedarisetti Krishna, gollaprolu Vilage.
4. Gollapalli Nagu Gollaprolu Village.
5. Jalligampala Seshagiri Rao Gollaprolu Village.
6. Singuluri Siva Pithapuram,
7. Balaji Enterprises and General Merchant and Vuyuuru Mandal.
8. Gadi Srinu,Pithapuram .
9. Vuta Srinu Gollaprolu Village.
10. Viswanadham Durga Rao, Gollaprolu
11. Aditya Birla Finance Limited, kakinada.
12. UGRO Capital limited. Rajamahendravaram.
13. ORIGO Finance Private Limited, Vakalapudi Branch,
14. Bandhan Bank, Rep., by its Branch Manager, Balaji cheruvu Branch,
15. Bajaj Finance limited, Samalkot.
16. Lending Kart Finance limited, Rep.by its Manager, Ahmedabad.
17. SMFG India credit company limited, Pithapuram.
18. Ashu Finance Limited, Visakhapatnam.
19. Kinara Capital Vijaya Complex, Valasapakala,
20. Perumalla Finance, Kakinada.
21. Surneedi Bulliyya, Gollaprolu Village
22. Kurru Ayyanna Gollaprolu Village.
23. Pasupuleti Apparao Gollaprolu Village.
24. Sanipalli Venkataramana Chebrolu.
25. Parvatha Krishna Gollaprolu Village.
26. Cheduluri Manikyam, Gollaprolu Village.
27. Chikkireddi Subrahmanyam, Gollaprolu Village.
28. Penupothula Venkatalaxmi, Gollaprolu Village.
29. Kola Venkataramana, Durgada Village
30. Sri Dhana Lakshmi Traders, Vadlamannadu.
31. Geddamuri Baburaov @ Dorababu Gollaprolu Village.
32. Anisetti Satyanarayana, Gollaprolu Village.
33. Madepalli Srinu, Gollaprolu Village.
34. Tirumalasetti Ramaswamy Gollaprolu Village.
35. Gundra Suryaprakash, Gollaprolu Village.
36. Jyothula Chalamayya Gollaprolu Village.
37. Raparthi Veerraju, Gollaprolu Village.
38. Muralasetti Kondababu, Gollaprolu Village.
39. Velugula Ramanna dora, Durgada village.
40. Atchuta Sambha, Bhalaramapuram.
41. Gadi Raju, Durgada.
42. Gurram Gopi, Chinnajaggampeta
43. Dasam Suribabu, Tatiparthi Village.
44. Peketi Babji, Gollaprolu Village.
45. Kankatala Venkatraju @ Srinu, G.Kothapalli Village.
46. Relangi Jogi Koteswarao, Sankavaram village.
47. Yeluri Sathibabu Meraka Chamavaram Village.
48. Dangeti Ramesh, Rowthulapudi Village.
49. Giduturi Nookaraju, Rowthulapudi Village.
50. Gandreti Rajkumar, Sankavaram Village.
51. Kanigiri Varalu,Sankavaram Village.
52. Inti Suryanarayana, Sankavaram Village.
53. Gabu Babji, Tatitprthi Village
54. Kanda Rajubabu, Kirlampudi
55. Dasam Srinu, Kirlampudi.
56. Kommula Srinu, Rowthulapudi Viliage.
57. Mogili Samba Sivarao, Gollaprolu Village.
58. Turangi Kondababu, Konthangi Village.
59. Kammila Sathibabu, Sankavaram Village.
60. Dasam Srinu, Tatiparthi Village,
61. Jigireddi Govindu, Rowthulapudi Village.
62. Kumpatla Venkanna @ Dorababu, Tatiparthi Village,
63. Uggirala Chakrarao, Chendurthi Village.
64. Neeli Kameswarao, Chendurthi Village.
65. Gollapalli Bhadrarao, Gollaprolu Village (M).
66. Gurram Nagaraju, Chinnajaggampeta Village.
67. Vanimina Subbrao, Gidajam Village.
68. Padala Adharao, Gidajam village.
69. Bank of Baroda, Pithapuram,Branch Stuvartpeta,
70. Mainam Durga, Gollaprolu Village.
71. Sivalanka Tatarao, Chebrolu Village.
72. Ankith Trading Company, . General Merchant Chipurupalli.
73. Mallipamula Thasu,Gollaprolu.

పై నెంబరు గల పిటీషన్‌లో పై తెలుపబడిన కోర్టులో పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పిటిషను దాఖలు చేసుకున్నారు. కావున ఈ ప్రకటన ద్వారా మీకు మరియు ఇందు తెలుపబడిన రెస్పాండెంట్స్ వారికి ఏవిధమైన ఆక్షేపణలు ఉన్న **ది. 28-6-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు ప్రత్యక్షంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై తెలుపబడిన శ్రీ కోర్టు నందు హాజరు అయి మీకు ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో కోర్టు వారు మీకు పరోక్షంగా కేసును తీర్మానించెదరు.
ఇది శ్రీ కోర్టు వారు ఆర్డరు ప్రకారం ప్రచురించడమైనది.
వాయిదా: 28-6-2024
సిహెచ్.ఎస్.వి.ఎస్.వి.ప్రసాద్‌శర్మ
పిఠాపురం అడ్వకేట్, పిఠాపురం
తేది:09-5-24 సెల్: 8885256972